క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అడ్డతీగల: అడ్డతీగల సబ్‌స్టేషన్ పరిధిలోని 33 కేవీ విద్యుత్ లైన్ల వద్ద చెట్ల కొమ్మల తొలగింపు, లైన్లు మరమ్మతుల కారణంగా శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ట్రాన్స్‌కో రంపచోడవరం ఈఈ యూసఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

ఈవోపీఆర్‌డీగా వెంకటరావు



అరకులోయటౌన్: మండల ఈఓపీఆర్‌డీ(విస్తరణాధికారి)గా ఎల్.వెంకటరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం ఉమ్మడి జిల్లా కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వెంకటరావుకు పదోన్నతిపై అరకులోయ ఈవోపీఆర్‌డీగా ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు ఇక్కడ ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీగా చొంపి పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్‌డీగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరావు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటామని, ఇంటిపన్ను వసూలు, తదితర అంశాలపై దృష్టి సారించి, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామన్నారు.

మహిళా బిల్లు ఆమోదంపై హర్షం



బాక ఈశ్వరి

దుంబ్రిగుడ: భారత పార్లమెంట్‌లో మహిళల రిజర్వేషన్ బిల్లు ఆమోదం హర్షణీయమని ఎంపీపీ బాక ఈశ్వరి తెలిపారు. ఆమె మాట్లాడుతూ పార్లమెంట్‌లో కేంద్రం ప్రకటించిన మహిళా బిల్లు ఆమోదంపై వైస్సార్‌సీపీ ఎంపీలందరు మద్దతు ప్రకటించం శుభపరిమణమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ మేరకు మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన బిల్లుపై ఆమోదించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేశారని స్పష్టం చేశారు. పలు కీలక పదవులను మహిళలకు కేటాయించారన్నారు.

భక్తులకు అన్నసమారాధన



అన్నసమారాధనలో భవానీ మాలధారులు

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి ప్రసాదాన్ని స్వీకరించినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా భవానీ మాలధారులకు ఆలయ కమిటీ ప్రత్యేక అన్నసమారాధన నిర్వహించింది. మధ్యాహ్న హారతికి విశేషంగా భక్తులు హాజరై భజనలు చేశారు.

ఆరోగ్య భద్రతపై అవగాహన



మాట్లాడుతున్న ఎంఈవో రాంబాబు

కొయ్యూరు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంఈవో రాంబాబు ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయులకు ఆరోగ్య భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో రాంబాబు మాట్లాడుతూ మొబైల్ ఫోన్ల అతి వినియోగం అనర్థమన్నారు. రేడియేషన్ ప్రభావం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. పిల్లలకు ఫోన్లు తరచూ ఇవ్వొద్దని సూచించారు. ఉపాధ్యాయులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఫిజియోథెరపీపై వైద్యులు కుమార్, మోహన్‌లు అవగాహన కల్పించారు. విశాఖకు చెందిన నిజాం ఫిజియోథెరపీ సంస్థ ఆధ్వర్యంలో పలు ఫిజియోథెరపీ పరికరాలను ప్రదర్శనలో ఉంచారు.

గురజాడ రచనలు స్ఫూర్తిదాయకం



విద్యార్థికి బహుమతి అందజేస్తున్న పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి



కొయ్యూరులో గురజాడ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు



చింతూరులో మాట్లాడుతున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం

ఘనంగా గురజాడ అప్పారావు జయంతి

పాడేరు రూరల్ : తెలుగు వెలుగులు వెలిగించి అభ్యుదయాన్ని రగిలించి కొత్త జాడలు నిర్మించిన సాహితి వెలుగు జాడ గురుజాడ వెంకట అప్పారావు అని పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. రమాదేవి అన్నారు. గురజాడ వెంకట అప్పారావు జయంతి వేడుకలను గురువారం పాడేరులో ఘనంగా నిర్వహించారు. పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ నాడు కన్యా శుల్కం, బాల్య వివాహాలు, వితంతు వివాహాలు నిషేదం, స్త్రీ విద్యా నిషేదం వంటి అనేక సాంఘిక దురాచారాలను ఖండిస్తూ మూఢ నమ్మకాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా గురజాడ రచనలు చేశారన్నారు. గురజాడ రచనలు నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు అనందరాజు, ప్రధాన కార్యదర్శి యండమూరి పారయ్య, పాడేరు గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో గురజాడ అప్పరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్, తెలుగు విభాగాధిపతి టీఎస్ రసూల్ మాట్లాడుతూ గురజాడ రచనల ద్వారా సమాజంలో వచ్చిన మార్పులను విద్యార్థులకు వివరించారు. అధ్యాపకులు మురళీధర్, అశ్వినిరెడ్డి, వారిజా, రాధాకుమారి, చంద్రకళ కుమారి, సౌజన్య, జయలక్ష్మి, గౌరీశంకర్, అచ్యుతరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని మర్రిపాలెంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురజాడ అప్పారావు జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ షేక్ హారూన్ మాట్లాడుతూ సాంఘిక దురాచారాలపై గురజాడ తన రచనలతో పోరాటం చేశారన్నారు. తెలుగు శాఖా అధ్యక్షురాలు మహాలక్ష్మి మాట్లాడుతూ గురజాడ దేశభక్తి గేయం ఎల్లలు లేని విశ్వ మానవ ప్రేమను చాటి చెప్పిందన్నారు.ఆయన భాష, ఇతివృత్త సేకరణ, రచనా శైలి సమాజంలో సరికొత్త మార్పులు తీసుకొచ్చాయని కొనిడారు. అధ్యాపకులు కృష్ణ, శ్రీనివాస్, రాజుబాబు, రమణమూర్తి, సౌమిత్రి, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో గురజాడ వెంకట అప్పారావు జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం మాట్లాడుతూ గురజాడ గొప్ప సంఘ సంస్కర్తగా నిలిచారని ఆయన తెలుగు భాష ఉన్నంత వరకు జీవించి ఉంటారన్నారు. ఆధునిక మహిళకు నిర్వచనం చెప్పిన వ్యక్తి మన గురజాడ అని కొనియాడారు. తెలుగు విభాగాధిపతి శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, అధ్యాపకులు వెంకట్రావు, శకుంతల, హారతి, అప్పనమ్మ, శైలజ తదితరులున్నారు.

సమయపాలన తప్పనిసరి



చెత్త తొలగింపు పనులను పరిశీలిస్తున్న ఈవోపీఆర్‌డీ వెంకటరావు తదితరులు

అరకులోయటౌన్: మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ కేంద్రంలో ఈవోపీఆర్‌డీ ఎల్.వెంకటరావు గురువారం పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గార్డెన్ సమీపంలో జేసీబీతో చెత్త తొలగింపు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులతో ఆయన మాట్లాడారు. పద్మాపురం, పెదలబుడు మేజర్ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు యూనిఫారం ధరించి, రోజూ తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని, సమయపాలన పాటించాలన్నారు. ఇంటి పన్ను వసూళ్లు, హాజరు నిర్వహణపై దృష్టి సారించాలని పంచాయతీ ఈఓలకు సూచించారు. ఈఓలు సీహెచ్. శ్రీనివాసరెడ్డి, రాజ్ కుమార్, చొంపి పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, వైఎస్సార్ సీనియర్ నాయకుడు సుబ్రయ్య, ఉప సర్పంచ్ భగత్‌రామ్, వార్డు సభ్యుడు మంగ్లి తదితరులున్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి



మొట్టుమామిడిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ మత్స్యలింగం

హుకుంపేట: మండలంలోని ములియపుట్టు పంచాయతీ మొట్టుమామిడి గ్రామంలో జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం గురువారం పర్యటించారు. గ్రామంలో తాగునీటి సమస్యను స్థానికులు విన్నవించారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటి బావిని పరిశీలించారు. బావిలో నీరు కలుషితంగా ఉండడాన్ని గమనించారు. ఆయన మాట్లాడుతూ త్వరలో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. జిల్లా పరిషత్ నిధులు కేటాయించి గ్రామ సమీపంలో బావి నుంచి మోటార్ కనెక్షన్ ద్వారా ఇంటింటా కులాయి ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు, నాయకులు కల్యాణ్, బింబో, భీమన్న పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధికి కృషి చేయాలి



ప్రేరణ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అనూషదేవి, ఎంపీడీవో ఆశాజ్యోతి తదితరులు



పాడేరులో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో వెంకటరావు, ఎంఈవో రామచంద్రరావు

పాడేరు రూరల్ : నీతి ఆయోగ్ సూచికలైన గర్భిణులు, పిల్లల ఆరోగ్య రక్షణ, విద్య అనే మూడు అంశాలపై ప్రేరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పాడేరు ఇన్‌చార్జి ఎంపీడీవో ఆర్.వెంకటరావు స్పష్టం చేశారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రేరణ పోస్టర్లను వారు ఆవిష్కరించారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రేరణ కమిటీ సభ్యులు జిల్లాలో మూడు మండలాలను పైలట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేశారని వాటిలో పాడేరు మండలం ఒకటని ఎంపీడీవో వెంకటరావు చెప్పారు. ఎంఈవో ఎస్.రామచంద్రరావు మాట్లాడుతూ ప్రేరణ కార్యక్రమానికి సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రేరణ కార్యక్రమం అమలు కోసం మండలంలో 33 పాఠశాలలను ఎంపిక చేశామన్నారు. ప్రేరణ కార్యక్రమాల మేనేజర్ జి.నారాయణరెడ్డి, జిల్లా ఆస్పత్రి వైద్యులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, విద్యాశాఖ క్లస్టర్ రీసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: నీతి అయోగ్ సూచనల మేరకు సుస్థిర అభివృద్ధికి అందరూ కృషి చేయాలని ఎంపీపీ కోరాబు అనూషదేవి అన్నారు. ఎంపీడీవో ఆశాజ్యోతి అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో విద్య, వైద్యశాఖ, ఐసీడీఎస్ అధికారులు, సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా ఐసీడీఎస్ ద్వారా నిర్వహిస్తున్న ప్రేరణ కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎంఈవో ప్రసాద్, ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి, డాక్టర్ జానకి, ఐసీడీఎస్ ఏసీడీపీవో రామలక్ష్మి, ఎడీసీ సభ్యులు పార్కపీ రాజన్, అభిన్ బసంత్ పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం



పెదబయలులో గణేష్ నిమజ్జనం ఊరేగింపులో గ్రామస్తులు



వంజంగి హిల్స్ ప్రాంతంలోని గణపతి విగ్రహాన్ని ఊరేగిస్తున్న యువకులు

సాక్షి, పాడేరు: గ్రామాల్లో వినాయక విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం కార్యక్రమాల సందడి నెలకొంది.చవితి వేడుకల్లో భాగంగా పలు గ్రామాల్లోని మండపాల్లో పూజలందుకుంటున్న గణనాథుని విగ్రహాలను గురువారం సాయంత్రం ఊరేగించారు.పాడేరు పట్టణంలోను గిరిజన యువతి,యువకులు డ్యాన్స్‌లతో సందడి చేశారు.అలాగే వంజంగి,ఇరడాపల్లి,గుత్తులపుట్టు,చింతలవీధి పంచాయతీల పరిధిలోను గణపతి విగ్రహాలను గిరిజనులు ఘనంగా ఊరేగించి,సమీపంలోని గెడ్డలలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

చింతపల్లిరూరల్: మండలంలో పలు చోట్ల వినాయకుని నిమజ్జనాలు గురువారం ఘనంగా జరిగాయి. థింసా నృత్యాలతో యువత సందడి చేశారు. ఇందులో భాగంగా చింతపల్లిలో చైతన్యనగర్‌లో జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. అనంతరం గణేష్ విగ్రహాన్ని ఊరేగించి నిమజ్జనం చేశారు. లడ్డూ వేలంపాటలో దేశెట్టి సత్యనారాయణ, వెంకటలక్ష్మిలు రూ.30 వేలకు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా వారిని ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు.

పెదబయలు: మండలంలోని సీతగుంట పంచాయతీ పెదబయలు సి కాలనీ,రోగులపేట గ్రామంలో వినాయకచవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. లడ్డూను నిర్వాహకులు వేలంపాట నిర్వహించారు.రూ.4 వేలకు రూడ బొజ్జయ్య దక్కించుకున్నారు.

నేడు మండల సమావేశం

కూనవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పాయం రంగమ్మ అధ్యక్షతన శుక్రవారం ఉదయం 10.30 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ప్రేమ్‌సాగర్ గురువారం తెలిపారు. జెడ్పీటీసీ గుజ్జా విజయ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలతో సమావేశానికి రావాలని సూచించారు.

గ్రామ వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

అరకులోయ రూరల్: మండలంలో పద్మాపురం మేజర్ పంచాయతీ సచివాలయం-1 , సచివాలయం -2 పరిధిలో ఖాళీగా ఉన్న రెండు గ్రామ వలంటీర్ పోస్టులకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎంపీడీవో నగేష్ చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 22 నుంచి 25వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

రేపు మెగా రక్తదాన శిబిరం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

హుకుంపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కొండబాబు, బీజేపీ మండల అధ్యక్షుడు గాసన్న తెలిపారు. వారు గురువారం విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. శిబిరంలో 18 సంవత్సరాలు పైబడిన యువత తరలివచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. నాయకులు మత్యకొండబాబు, ఆనంద్, సుధాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు, నిత్యావసర సరకులతో విద్యార్థులు చిత్రంలో సర్పంచ్ సున్నం అభిరామ్, దాతలు

కూనవరం: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సర్పంచ్ సున్నం అభిరామ్ అన్నారు. మండలంలోని చినార్కూరు పంచాయతీలో శ్రీరామ్‌పురం, వెంకన్నగూడెం, పంద్రాజుపల్లి పాఠశాలలకు చెందిన 70 మంది విద్యార్థులకు హోప్ చారిటబుల్ సొసైటీ సమకూర్చిన బియ్యం, దుప్పట్లు, ఆయిల్ ప్యాకెట్లు, పంచదార, గోధుమపిండి తదితర నిత్యావసర వస్తువులను సర్పంచ్ అభిరామ్ గురువారం పంపిణీ చేశారు. హోప్ చారిటబుల్ సొసైటీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాస్టర్ బొడ్డు సుధాకర్, సంస్థ సిబ్బంది ఆసిన్ సైదులు, తరుణ, రవి, బాబ్జి పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



మురుగునీటి గుంతల్లో గంబూషియా చేప పిల్లలను వదులుతున్న ప్రజాప్రతినిధులు

చింతూరు: సీజనల్ వ్యాధుల నివారణకు మురుగునీటి గుంటల్లో వైద్య ఆరోగ్యశాఖ అధ్వర్యంలో గురువారం ఎర్రంపేటలో ఎంపీపీ సవలం అమల చేతుల మీదుగా గంబూషియా చేప పిల్లలను వదిలారు. డివిజన్ పరిధిలోని పది పీహెచ్‌సీల పరిధిలో డెంగ్యూ, మలేరియా వ్యాధుల ప్రభావిత గ్రామాల్లో దోమల ఉధృతిని తగ్గించేందుకు మురుగునీటి కాలువల్లో గంబూషియా చేప పిల్లలను ఎంపీపీ సవలం అమల తదితరులు వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అమల మాట్లాడుతూ దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంబూషియా చేప పిల్లలు దోమల లార్వాను తింటాయని తద్వారా దోమల ఉత్పత్తిని తగ్గించవచ్చన్నారు. పది పీహెచ్‌సీల పరిదిలోని 71 గ్రామాల్లో 75 నీటి గుంతల్లో 12వేల ఐదు వందల చేప పిల్లలను వదిలినట్లు వైద్యశాఖ అధికారులు వెల్లడించారు. సర్పంచ్ కారం కన్నారావు, వైద్యులు ఉదయకుమార్, ఎంపీడీవో వెంకటరత్నం, వైద్య సిబ్బంది రాంప్రసాద్, గంగరాజు, రోజారమణి, చినలక్ష్మి తదితరులున్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



పెదబయలు సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో పూర్ణయ్య



లక్ష్మీపురంలో పోషకాహారం ఆవశ్యకతను వివరిస్తున్న సీడీపీవో విజయగౌరి

పెదబయలు: పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ వరహాలమ్మ, ఎంపీడీవో పూర్ణయ్య, సీడీపీవో రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. పౌష్టికాహారం ఆశ్యకతను గర్భిణులు, బాలింతలకు వారు వివరించారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆకుకూరలు, తాజా పండ్లు, ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ పోషణ పదార్థాలను వినియోగించుకోవాలన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో నెల వారిగా పౌష్టికాహారం అందిస్తోందని, గర్భిణిలకు ఆరోగ్య పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్యవంతమైన శిశువుల సుఖ ప్రసవాలే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సచివాలయం మహిళా పోలీసులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

జి.మాడుగుల: స్థానిక వెలుగు కార్యాయలంలో ఐసీడీఎస్ అధ్వర్యంలో గురువారం పోషకాహార మాసోత్సవాల అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో చంద్రశేఖరరావు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోషకాహారం ఆవశ్యకతను సీడీపీవో సువర్ణమ్మ వివరించారు. వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఎంపీటీసీ మత్స్యరాస విజయకుమారి, సీడీపీవో సువర్ణమ్మ, పీఆర్ ఏఈ మాణిక్యం , సర్పంచ్ కిముడు రాంబాబు, ఏపీఎం సుందరమ్మ, సూపర్‌వైజర్లు విజయకుమారి, లక్ష్మి, సత్యసుజాత,సత్యవతి, మణికుమారి పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని లక్ష్మీపురం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన పోషణ మాసోత్సవాల కార్యక్రమంలో సీడీపీవో విజయగౌరీ మాట్లాడుతూ మాత, శిశు సంరక్షణ మంచి పౌష్టికాహారంతోనే సాధ్యమన్నారు.ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. డాక్టర్ గౌతమి, సూపర్‌వైజర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

మారేడుమిల్లి: స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మసోత్సవాలను గురువారం నిర్వహించారు. మారేడుమిల్లి ఐసీడీస్ సీడీపీవో ప్రసన్న విశ్వనాథ్ మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సర్పంచ్ కొండ జాకబ్ , జడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీబాబు మాట్లాడుతూ ఆకుకూరలు, పండ్లు, పప్పుధినుసులు రోజువారి ఆహారంలో ఉండేలా చూసుకోవాలన్నారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సత్యనారాయణమ్మ ,చిన్నసీత,రవళి, స్వరూప, చిరంజీవి, హైమవతి, మంగా తదితరులు పాల్గొన్నారు.



జి.మాడుగులలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీవో చంద్రశేఖరరావు తదితరులు



మారేడుమిల్లిలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష



సొలభం గ్రామంలో మాట్లాడుతున్న సర్పంచ్ హనుమంతరావు



యండపల్లివలసలో ఆరోగ్య వివరాలు సేకరిస్తున్న ఏఎన్ఎం పాపయ్యమ్మ తదితరులు



బంగారుమెట్టలో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

అరకులోయ రూరల్: పద్మాపురం మేజర్ పంచాయతీలోని యండపల్లివలస, దుమగూడ గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఏఎన్ఎం చెట్టి పాపయ్యమ్మ, వైద్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య వివరాలు సేకరించి, నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం పాపయ్యమ్మ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మరింత చేరువగా ఆరోగ్య సేవలందుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఎటువంటి అనారోగ్యం గురైనా సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల్లో సంప్రదించి వైద్యం పొందాలన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ పూర్ణిమ్మ, హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ, ఆశ కార్యకర్తలు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో సొలభం సచివాలయం-2లో సర్పంచ్ ఐసరం హనుమంతరావు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, ఉచిత రక్త పరీక్షలు, వ్యాధుల పరిశీలన తదితర అంశాలపై వైద్య సిబ్బంది ఫ్లకార్డులు ప్రదర్శించారు. హెచ్‌వీ ఈశ్వరమ్మ, నాయకుడు చిరంజీవినాయుడు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని బంగారుమెట్ట పంచాయతీ కేంద్రంతో పాటు కరిముఖిపుట్టు పంచాయతీ తాంగుల గ్రామాల్లో గురువారం కిలగాడ పీహెచ్‌సీ వైద్య సిబ్బంది జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీపీ, సుగర్, కిడ్నీ, నరాల బలహీనత, చిన్న పిల్లల ఎదుగుదలలో లోపంపై అడిగి తెలుసుకున్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం యొక్క కరపత్రం అందించి, గ్రామాల్లో గిరిజనులకు అవగాహన కల్పించారు. ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రహ్మణ్యం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి

రంపచోడవరం: తామరపల్లి పంచాయతీ ఈతలపాడులో జెడ్పీ నిధులతో చేపడుతున్న రోడ్డు పనులకు ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి తదితరులు గురువారం శంకుస్థాపన చేశారు ఎంపీటీసీ కుంజం వంశీ మాట్లాడుతూ గ్రామానికి రోడ్డు మంజూరు చేయడంపై గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, మండల పార్టీ కన్వీనర్ జల్లేపల్లి రామన్నదొర, సర్పంచ్ ఎం.ఆనంద్ రెడ్డి, వార్డు సభ్యులు వెంకన్న, గోపాల్, సచివాలయం కన్వీనర్ బాపిరాజు, అబ్బులు, నాయకులు ఆనందరావు, బాపిరాజు, నాగన్నదొర, చితుకులరెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.